ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 19, నవంబర్ 2023


42:కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ శనివారం బాగ్ అంబర్ పేట డివిజన్ సీఈ కాలనీ లో కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి సతీమణి నందితతో కలసి ఆ పార్టీ నాయకురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేయాలని వారు ప్రజలు కోరారు.



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 18:



తెలంగాణలో గెలిచి.. మహారాష్ట్రకు వస్తానని బీజేపీ, కాంగ్రెస్‌లకు భయం పట్టుకుంది: కేసీఆర్



2

బీఆర్ఎస్ గుర్తు కారు... స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉంది : వరంగల్ సభలో అమిత్ షా



2

నేడు తెలంగాణలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటన



2

## అంబర్ పేట అభివృద్ధిని ప్రజలకు వివరించే

# బాధ్యత యువతదే

### బీఆర్ ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 18:** గత పాలకుల పాలన, గత ఐదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో అంబర్ పేటలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పే బాధ్యత యువతదే నని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కోరారు. శనివారం బీఆర్ఎస్ యువ నేత తలసాని సాయికిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కు మద్దతుగా అంబర్ పేట మహారాణా ప్రతాప్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ అత్మీయ సమ్మేళనంలో కాలేరు వెంకటేశ్ మాట్లాడారు. అంబర్ పేట అభివృద్ధి విషయంలో ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ధీటుగా తిప్పికొట్టే బాధ్యతను యువతనే తీసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అన్ని పథకాలూ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వివరించాల్సిన అవసరముందన్నారు. రేపు ఓటు అడిగే హక్కు బీఆర్ఎసకు తప్ప ఇతరపార్టీలకు లేదని కాలేరు అన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు అడుగుతున్నారని, గతంలో 11 ఛాన్సులు ఇస్తే రాష్ట్రానికి ఆ పార్టీ ఏం చేసిందని కాలేరు ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24 గంటల విద్యుత్ ఎందుకివ్వలేదని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. రాష్ట్రంలో చీకట్లు అలుముకుంటాయన్నారు. ఎన్నికల తర్వాత కేసీఆర్ బీమా అమలు చేసుకుందామన్నారు.కేసీఆర్‌ను ఓడించేందుకు ఢిల్లీ నుంచి చాలా మంది వస్తున్నారని.. సింహం మాత్రం సింగిల్‌గానే వస్తుందని తెలిపారు..తలసాని సాయికిరణ్ మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బలగాన్ని చాటి చెప్పేందుకే ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా యువత అంతా ఒక చోట చేరి మంచి చెడ్డలు మాట్లాడుకుంటూ మన బలగాన్ని చూపించుకోవాలనే సమ్మేళనాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల్లో బీఆర్ఎసకున్న ఆదరణను జీర్ణించుకోలేని స్థితిలో బీజేపీ, ఇతర పార్టీలు ఉన్నాయన్నాని ఆయన విమర్శించారు..



మహారాణాలో బీఆర్ఎస్ యువ అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న కాలేరు



మాట్లాడుతున్న తలసాని సాయి కిరణ్



పెద్ద ఎత్తున హాజరైన గులాబీ యువ దండు



నల్లకుంట డివిజన్ ఇంటింటి ప్రచారంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ



నల్లకుంట విజిటేబుల్ మార్కెట్ బస్తీలో కాలేరుకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



కూరగాయల మార్కెట్ లో జామ కాయ కొంటూ ఓటు అడుగుతున్న కాలేరు

## రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలె..

### అంబర్ పేట ఇంటింటి ప్రచారంలో బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 18:** నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సి.కృష్ణయాదవ్ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శనివారం అంబర్ పేట డివిజన్ బాబు నగర్, సబ్ బాపునగర్ ,న్యూ పటేల్ నగర్, అన్నపూర్ణ నగర్, నరేంద్ర నగర్, అహ్మద్ నగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేశారు...ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ పాదయాత్రలో నాయకులు రామచంద్ర గుప్తా, అంగరెల్లి నాగబాబు, పెంటం రాజు , యాదగిరి, దయాకర్ యాదవ్, మహేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



బాపునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సి.కృష్ణయాదవ్



నరేంద్రనగర్ లో సి.కృష్ణయాదవ్ మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

## బీఆర్ఎస్ అవినీతి పాలనను తరిమికొట్టాలి

### నల్లకుంట ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రోహిణ్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, నవంబర్ 18:** బీఆర్ఎస్ అవినీతి కుటుంబ పాలనను తరిమి కొట్టాలని.. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్?ను గెలిపించాల ని ఆ పార్టీ అంబర్ పేట నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ వి.రోహిణ్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తాను గెలిచిన వెంటనే అమలు చేస్తానని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అంబర్ పేట అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పే గులాబీ నేతలను నమ్మొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యూఐ నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆత్మీయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని కోరుతున్న రోహిణ్ రెడ్డి





నల్లకుంట కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రోహిణ్ రెడ్డి, పెద్ద ఎత్తున హాజరైన జనం

## సకల జనుల సౌభాగ్య తెలంగాణ 'మన మోదీ గ్యారెంటీ

- బీజేపీ భరోసా' పేరుతో బీజేపీ మేనిఫెస్టో
- ప్రజలందరికీ సుపరిపాలన - సమర్థవంతమైన పాలన
- రైతే రాజు... అందరికీ ఆహార భద్రత... నారీ శక్తి సహా పలు అంశాలు
- సరికొత్త విద్యాశ్రీ, వైద్యశ్రీ... అధికారికంగా తెలంగాణ విమోచన దినం
- ప్రకటించిన అమిత్ షా

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 18:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా శనివారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియా టవర్స్‌లో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సకల జనుల సౌభాగ్య పేరుతో ఈ ఎన్నికల ప్రణాళికను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ ప్రధాని నరేంద్రమోదీ గ్యారెంటీ ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే ప్రభుత్వం ఉంటే పథకాలు బాగా అమలవుతాయన్నారు. గతంలో వాజ్‌పేయి మూడు కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. చిన్న రాష్ట్రాలకు బీజేపీ అనుకూలమన్నారు. ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం రూ.2.15 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ఇచ్చామన్నారు. తెలుగు రాష్ట్రాలకు మూడు వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు కేటాయించామన్నారు. పదిఅంశాలు కలిగిన... సకల జనుల సౌభాగ్య తెలంగాణ 'మన మోదీ గ్యారెంటీ... బీజేపీ భరోసా' పేరుతో విడుదల చేసిన బీజేపీ మేనిఫెస్టోలో ముఖ్యాంశాలు...



లక్ష్మణ్, కిషన్ రెడ్డితో కలసి బీజేపీ మేని ఫెస్టో రిలీజ్ చేస్తున్న అమిత్ షా

1. ప్రజలందరికీ సుపరిపాలన - సమర్థవంతమైన పాలన
- అవినీతిని ఉక్కుపాదంతో అణచివేయడం - ప్రధాని మోదీ ఆలోచనలకు అనుగుణంగా సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ నినాదంతో సుపరిపాలన
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉన్నట్లుగా పెట్రోల్, డీజిల్ ధరలపై వ్యాట్‌ను తగ్గించి పెట్రో ఉత్పత్తుల ధరల తగ్గింపు
- ధరణి వ్యవస్థ స్థానంలో పారదర్శకమైన 'మీ భూమి' వ్యవస్థను తీసుకు వస్తాం
- కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ప్రత్యేక నోడల్ మంత్రిత్వ శాఖ ఏర్పాటు
- తెలంగాణ గల్ఫ్ నివాసితుల సంక్షేమం కోసం ప్రత్యేక నోడల్ విభాగం ఏర్పాటు

2. వెనుకబడిన వర్గాల సాధికారత - అందరికీ సమానంగా చట్టం వర్తింపు
3. కూడు, గుడు - ఆహార భద్రత, నివాసం
4. రైతే రాజు - అన్నదాతలకు అండలం. విత్తనాల కొనుగోలుకు రూ.2500 ఇన్‌పుట్ అసిస్టెన్స్
5. నారీ శక్తి - మహిళల నేతృత్వంలో అభివృద్ధి. మహిళా రైతుల కోసం మహిళా రైతు కార్పోరేషన్. మహిళలకు 10 లక్షల వరకు ఉద్యోగాలు
6. యువ శక్తి - యూపీఎస్సీ తరహాలో గ్రూప్ 1, గ్రూప్ 2 నిర్వహణ. ఈడబ్ల్యుఎస్ కోటాతో సహా అన్ని నియామకాలు ఆరు నెలల్లో పూర్తి.
7. విద్యాశ్రీ - నాణ్యమైన విద్య. మండల కేంద్రాల్లో నోడల్ స్కూళ్ల ఏర్పాటు అన్ని ప్రయివేటు స్కూళ్ళలో ఫీజుల విధానంపై పర్యవేక్షణ.
8. వైద్యశ్రీ - నాణ్యమైన వైద్య సంరక్షణ. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రయివేటు ఆసుపత్రిల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం. జిల్లాస్థాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ప్రోత్సాహం.
9. సమ్మిళిత అభివృద్ధి - పరిశ్రమలు, మౌలికవసతులు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ. కాళేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను రీయింబర్సుమెంట్స్.
10. వారసత్వం - సంస్కృతి, చరిత్ర. సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినం. జాతీయస్థాయిలో సమ్మక్క - సారక్క జాతర ఉత్సవాలు. వృద్ధులకు ఉచితంగా అయోధ్య, కాశీ యాత్ర. ఉమ్మడి పౌర స్మృతి కోసం కమిటీ ఏర్పాటు. బైరాన్ పల్లి, పరకాల ఊచకోతలను స్మరించుకుంటూ అగస్ట్ 27న రజాకార్ల దుష్కృత్యాల సంస్మరణ దినం.

- బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేయడం
- ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం

# కామారెడ్డికి వస్తున్న కేసీఆర్‌ను ఆశీర్వదించండి: మంత్రి కేటీఆర్..

**ఇయ్యాల్టి న్యూస్, కామారెడ్డి , నవంబర్ 18:**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీలు విద్యుత్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కామారెడ్డిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కష్టాలు అందరికీ తెలిసిందే అన్నారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ ఎక్కడిది? అని ప్రశ్నిస్తున్నారని, కామారెడ్డిలో పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డి విద్యుత్ తీగలు పట్టుకుంటే కరెంట్ ఉందా? లేదా? తెలుస్తుందని చురకలు అంటించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ కష్టాలు తీరాయన్నారు. అందుకే మన వద్ద వరి సాగు పెరిగిందన్నారు. తెలంగాణలో అమలవుతోన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతున్నారని, ఈ ఎన్నికల్లో గెలిచాక కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ప్రధాని మోదీకి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి తెలంగాణపై ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు ధరణి ఎత్తేసి... పట్వారీ వ్యవస్థను తీసుకు రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. పట్వారీ వ్యవస్థ వద్దు... ధరణి ముద్దు అనేవారికి ఈసారి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పట్వారీ వ్యవస్థను తీసుకువచ్చి మళ్లీ రైతులు, తెలంగాణ ప్రజల జీవితాలను ఆగం చేస్తారని కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు.




## నేడు తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ పర్యటన

### ఖానాపూర్, అసిఫాబాద్‌లలో ప్రచారం



**ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , నవంబర్ 18:**కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ నేడు తెలంగాణకు రానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అగ్రనేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికలకు మరో పది రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి ఆయా పార్టీల అగ్రనేతలు తెలంగాణకు వరుస కడుతున్నారు. నేడు ప్రియాంక గాంధీ ఖానాపూర్, అసిఫాబాద్‌లలో పర్యటించనున్నారు. ఆమె ఢిల్లీ నుంచి నాందేడ్ చేరుకొని, అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఖానాపూర్ చేరుకుంటారు. ఇక్కడ గంటసేపు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం అసిఫాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తారు.

## తెరపై విమర్శలు.. తెరవెనుక ఒప్పందాలు!

### బీజేపీ, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన విజయశాంతి.

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 18:**బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని తొలగించవద్దని అధిష్ఠానాన్ని కోరామని, కానీ ఆయనను తొలగించడంతో తెలంగాణలో బీజేపీ పరువు పోయిందని తాజాగా కాంగ్రెస్‌లో చేరిన విజయశాంతి అన్నారు. పార్టీలో చేరిన తర్వాత ఆమె తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... తిరిగి కాంగ్రెస్‌లోకి రావడం, పాతమిత్రులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ చెబితేనే ఆ పార్టీలోకి వెళ్లానని, కానీ ఏళ్లు గడచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఆధారాలు ఉండి కూడా బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒక్కటేనని ఆరోపించారు. తెరపై విమర్శలు చేసుకుంటూ... తెర వెనుక ఒప్పందాలు చేసుకున్నాయని విమర్శించారు. కేసీఆర్ అవినీతిని బయటకు లాగి ఆయనను లోపలేస్తామని చెప్పారని, కానీ ఎలాంటి చర్యలు




తీసుకోలేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా అందరూ... కేసీఆర్ అవినీతిపరుడని చెప్పారని, అలాగే మోదీ వద్ద కేసీఆర్ అవినీతికి సంబంధించి అన్ని వివరాలు ఉన్నాయని, అయినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ... పార్టీ కార్యకర్తలను, నాయకులను మోసం చేస్తోందని ఆరోపించారు. బండి సంజయ్‌ని మార్చవద్దని నాలుగు నెలల ముందు చెప్పానని, కానీ పట్టించుకోలేదన్నారు. బండి సంజయ్‌ని మార్చిన తర్వాత బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ నాటిన ఓ విత్తనం... బీజేపీలో బండి సంజయ్‌ని మార్చేసిందన్నారు.

## ముస్లిం సమాజానికి... హిందూ యువతకు బండి సంజయ్ విజ్ఞప్తి

**ఇయ్యాల్టి న్యూస్, భైంసా , నవంబర్ 18:**బీజేపీ సభకు వచ్చిన జనాన్ని చూసి సీఎం కేసీఆర్ గుండె పగిలిపోవడం ఖాయమని... బీజేపీ బంపర్ మెజార్టీతో గెలవడం తథ్యమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మనలో హిందూ రక్తం ప్రవహిస్తే.. ఛత్రపతి శివాజీ వారసులమైతే.. నవంబర్ 3న ముథోల్‌లో విజయోత్సవాలు జరపవలసిందే అన్నారు. బండి సంజయ్ ఈ రోజు భైంసాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పార్టీ అభ్యర్థి రామారావు పటేల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే ముథోల్‌ను దత్తత తీసుకుంటానని హామీ ఇచ్చారు. భైంసా - నిర్మల్ మీదుగా మంచిర్యాల వరకు రైల్వే లైన్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. జాతీయ రహదారిని మహోర్ వరకు పొడిగించాలనే ప్రజల డిమాండును కేంద్రం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.ముథోల్ టెక్స్ టైల్ పార్క్, పీజీ కాలేజీ, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. గోదావరి నదిపై ఎత్తిపోతల పథకాల ద్వారా ముథోల్ నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామన్నారు. పెండింగులో ఉన్న సుద్ధ వాగు ప్రాజెక్టు కాల్వ



నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. భైంసాను మైసాగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ వాస్తవానికి ఆ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో చెల్లని రూపాయి అన్నారు. వందలాది మంది యువత బలిదానాలతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. డిసెంబర్ 4వ తేదీన కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి కావడం తప్పదన్నారు.

## మంత్రి మల్లన్నకు హైకోర్టులో ఊరట..

- ఎన్నికల అపిడవిట్ ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్
- నామినేషన్ తిరస్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరిన పిటిషనర్
- పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 18: తెలంగాణ మంత్రి మల్లారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన ఎన్నికల అఫిడవిట్ ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. మల్లారెడ్డి అఫిడవిట్ లో తప్పులు ఉన్నాయని... ఆ విషయాన్ని రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. మల్లారెడ్డి నామినేషన్ ను తిరస్కరించేలా ఆదేశాలను జారీ చేయాలని పిటిషనర్ అంజిరెడ్డి కోర్టును కోరారు. అయితే మల్లారెడ్డి అఫిడవిట్ పై అంజిరెడ్డికి రిటర్నింగ్ అధికారి ఇప్పటికే సమాధానమిచ్చారని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది.

## బీఆర్ఎస్ గుర్తు కారు... స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉంది


### వరంగల్ సభలో అమిత్ షా



**ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, నవంబర్ 18:**బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారని కేంద్ర హోంశాఖమంత్రి, బీజేపీ నేత అమిత్ షా అన్నారు. వరంగల్‌లో నిర్వహించిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓరుగల్లు కాకతీయుల రాజధాని... ఇలాంటి గడ్డపై అందరికీ నమస్కరిస్తూ సభను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. భద్రకాళీ దేవాలయం, వేయి స్తంభాల గుడి, మల్లన్న దేవాలయం, రామప్ప దేవాలయం, కొలనుపాక జైనమందిరం... ఇవన్నీ తెలంగాణ వారసత్వానికి ప్రతీక అన్నారు. మీరు వేసే ఓటు భారత ప్రజల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. సర్‌ప్లస్‌లో ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణను కేసీఆర్ అవినీతిమయంగా మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ లంచగొండి సమితి అన్నారు. మియాపూర్ భూముల కుంభకోణంలో రూ.4వేల కోట్ల దోపిడీ జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అతిపెద్ద కుంభకోణం జరిగిందన్నారు. మిషన్ కాకతీయలో రూ.22వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన కుంభకోణాలు చెప్పడానికి వారం రోజులు కూడా సరిపోదన్నారు. తెలంగాణలో మద్యాన్ని వరదగా పారిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వం బుజ్జగింపు చర్యలకు, సంతుష్టీకరణ చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణ విమోచన దినాన్ని కూడా నిర్వహించడం లేదన్నారు. మతోన్మాద రాజకీయంతో మజ్లిస్ పార్టీకి తలొగ్గిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పుణ్యమా అని హైదరాబాద్... భారత్‌లో కలిసిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓవైసీ ఒత్తిడికి లొంగి కేసీఆర్... రాజ్యాంగానికి విరుద్ధంగా మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ఆరోపించారు.

### తెలంగాణలో గెలిచి.. మహారాష్ట్రకు వస్తానని

## బీజేపీ, కాంగ్రెస్‌లకు భయం పట్టుకుంది: కేసీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, జనగామ, నవంబర్ 18:**రైతుబంధు వృథా అని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. శనివారం జనగామ నియోజకవర్గం చేర్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ... పల్లా రాజేశ్వర రెడ్డిని గెలిపిస్తే రైతుబంధు క్రమంగా రూ.16వేలకు పెంచుతామన్నారు. బీఆర్ఎస్ మీ కళ్లముందే పుట్టిన పార్టీ అన్నారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ అన్నారు. కానీ కాంగ్రెస్ చరిత్ర అందరికీ తెలిసిందేనని, తెలంగాణను ముంచిందే ఆ పార్టీ అన్నారు. 58 ఏళ్ల పాటు తెలంగాణకు నష్టం చేసిందన్నారు. 2004లో మనతో పొత్తు కారణంగానే కాంగ్రెస్... తెలంగాణలో, ఢిల్లీలో అధికారంలోకి వచ్చిందని, అయినా రాష్ట్రాన్ని ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. దీంతో తెలంగాణ కోసం అందరం ఉద్యమించామన్నారు. చివరకు కేసీఆర్ చచ్చుడో... తెలంగాణ వచ్చుడో అని తాను ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ సాధించానన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పాలన, ఈ పదేళ్ల బీఆర్ఎస్ పాలనను పోల్చుకోవాలన్నారు.జీవనదుల మధ్య ఉన్న తెలంగాణకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. దగ్గరలోనే ఉన్న బచ్చన్నపేట చెరువులో గత పాలకుల సమయంలో నీళ్లు లేకుండెనని, ఉద్యమం సమయంలో ఇటు నుంచి వెళ్తున్న తాను ఓ సందర్భంలో బచ్చన్నపేటలో ఆగి గొడగొడ ఏడ్చానన్నారు (బాగా ఏడ్చానన్నారు). కానీ ఇప్పుడు అదే బచ్చన్నపేట చెరువులో నిత్యం నీళ్లు ఉంటున్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఇంటికి కాలువ నీరు వచ్చిందని, మంచి నీళ్లు వచ్చాయని, 24 గంటల విద్యుత్ ఇస్తున్నామన్నారు. ఇటీవల జనగామకు వచ్చి కుక్కలు వచ్చి మొరిగిపోయాయని పల్లా రాజేశ్వర రెడ్డి బాధపడుతున్నారని, కానీ కుక్కలు మొరుగుతూనే ఉంటాయని విపక్షాలను ఉద్దేశించి అన్నారు. కేసీఆర్‌కు పిండం పెట్టాలని అంటున్నారని, కానీ ప్రజలు ఎవరికి పిండం పెట్టాలో నిర్ణయించాలన్నారు. సిద్దిపేట, చేర్యాల కలిసే ఉంటాయని, కాబట్టి చేర్యాల కష్టాలు తనకు తెలుసునన్నారు.

## టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం..

### సాంకేతిక లోపం రావడంతో రేవంత్ రెడ్డి ప్రయాణం రద్దు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 18:**టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హెలికాప్టర్‌లో శనివారం సాంకేతిక లోపం తలెత్తింది. సాంకేతిక లోపం రావడంతో టీపీసీసీ అధ్యక్షుడి హెలికాప్టర్ ప్రయాణం రద్దయింది. దీంతో రోడ్డు మార్గంలో రేవంత్ రెడ్డి కామారెడ్డికి బయలుదేరారు. కామారెడ్డి నియోజకవర్గంలో శనివారం ఆయన మూడు సభలలో పాల్గొనవలసి ఉంది. రోడ్డు మార్గంలో రావడంతో సభలకు ఆయన ఆలస్యంగా వచ్చే అవకాశముంది. ఆయన తన సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కామారెడ్డిలోనూ పోటీ చేస్తున్నారు.




## హైదరాబాద్ లో 6.5 కోట్ల నగదు పట్టివేత..

- ఎన్నికల నేపథ్యంలో భారీ ఎత్తున పట్టుబడుతున్న డబ్బు
- ఖమ్మం జిల్లా నాయకుడిదిగా అనుమానం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 18:**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతోంది. పోలీసులు ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహిస్తున్నారు. తాజాగా శనివారం హైదరాబాద్ లోని అప్పా జంక్షన్ వద్ద ఏకంగా రూ. 6.5 కోట్ల డబ్బు పట్టుబడింది. ఆరు కార్లలో ఈ నగదును తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదు ఖమ్మం జిల్లాకు చెందిన నాయకుడిది అని అనుమానిస్తున్నారు. నగదుకు సంబంధించిన పత్రాలు లేకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
జనరల్ న్యూస్ ఆదివారం 19, నవంబర్ 2023 03


## వీడికి పిచ్చి ముదిరింది... ఎన్నికల్లో గెలుపుకోసం ఫకీరుతో చెప్పుదెబ్బలు తిన్న అభ్యర్థి.. నెట్టింట్లో వార్త వైరల్.



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** ప్రతి వ్యక్తికీ కొన్ని సెంటిమెంట్స్ ఉంటాయి. అయితే రాజకీయనాయకులకు, సినీ పరిశ్రమకు చెందిన వారికి ఈ సెంటిమెంట్లు మరీ ఎక్కువ. ముఖ్యంగా ఎన్నికల సమయంలో రాజకీయ నేతలు చేసే పనులు గురించి ఎంత చెప్పినా తక్కువే.. ఎన్నికలో గెలుపు కోసం తమ ఇష్టదైవాలను, బాబాలను దర్శించుకుంటూ ఉంటారు. ముఖ్యంగా ఒక్కసారి ఎన్నికల్లో విజయం సాధిస్తే.. ఆ సమయంలో ఏదైనా స్పెషల్ రీజన్ ఉందని గమనిస్తే.. దానిని వారు అదే సెంటిమెంట్‌గా ఫాలో అవుతుంటారు. తాజాగా ఓ రాజకీయ నాయకుడికి సెంటిమెంట్ కు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన మధ్యప్రదేశ్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ఒకరు ఇలాంటి సెంటిమెంట్‌నే ఫాలో అయ్యారు. స్థానికంగా ఉన్న ఓ బాబాతో చెప్పులతో కొట్టించుకున్నారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీకి శుక్రవారం పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో రత్లాం నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి పరాస్ సాక్లేచా శుక్రవారం ఉదయం రోడ్డు పక్కన ఉండే ఫకీర్ బాబా వద్దకు వెళ్లి చెప్పులతో కొట్టించుకుని ఆశీర్వాదం పొందారు.

# నేడు అహ్మదాబాద్ లో వరల్డ్ కప్ ఫైనల్..

- వరల్డ్ కప్ ఫైనల్ కోసం రూపొందించిన పిచ్ పై ఆసీస్ సారథి కమిన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు
- నువ్వా నేనా అంటున్న టీమిండియా, ఆసీస్
- పిచ్ ను పరిశీలించిన ఇరు జట్ల కెప్టెన్లు
- పిచ్ బాగానే ఉందన్న కమిన్స్
- ఈ పిచ్ పై వరల్డ్ కప్ లో ఓ మ్యాచ్ ఆడినట్టుగా ఉందని వెల్లడి



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** నేడు టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ టైటిల్ మ్యాచ్ కోసం ఏర్పాటు చేసిన పిచ్ ను టీమిండియా సారథి రోహిత్ శర్మ, ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ పరిశీలించారు. పిచ్ ను పరిశీలించిన అనంతరం పాట్ కమిన్స్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పిచ్ బాగుందని తెలిపాడు. అయితే ఇది ఇంతకుముందు ఉపయోగించిన పిచ్ లా కనిపిస్తోందని అభిప్రాయపడ్డాడు. బహుశా ఈ పిచ్ పై వరల్డ్ కప్ లో ఓ మ్యాచ్ (అక్టోబరు 14న టీమిండియా-పాకిస్థాన్ మ్యాచ్) జరిగి ఉంటుందని భావిస్తున్నానని కమిన్స్ పేర్కొన్నాడు. అయితే, పిచ్ స్వభావం ఎలాంటిదో చెప్పడానికి తానేమంత నిపుణుడ్ని కాదని, తనవరకైతే పిచ్ బాగానే ఉన్నట్టు కనిపించిందని వివరించాడు. తాను పిచ్ వద్దకు వెళ్లినప్పుడు గ్రౌండ్ సిబ్బంది నీళ్లతో తడిపి ఉంచారని, మరో 24 గంటలు గడిచాక దాన్ని మరోసారి పరిశీలిస్తే ఏదైనా చెప్పగలం అని కమిన్స్ అభిప్రాయపడ్డాడు.

## ఇక భారత్‌లోనే ఎల్‌ఏసీ మార్క్-2 ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ..!

### జనరల్ ఎలక్ట్రిక్‌కు అమెరికా గ్రీన్ సిగ్నల్..!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** భారత్‌లో ఎల్‌ఏసీ మార్క్-2 ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ జెట్ ఇంజిన్ల తయారీకి మార్గం సుగమమైంది. జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో ఇకపై దేశంలో ఫైటర్ జెట్ల ఇంజిన్లు తయారీకి అమెరికా అన్ని అనుమతులు జారీ చేసింది. ఈ సందర్భంగా డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వీ కామత్ మాట్లాడుతూ ఎల్‌సీఏ మార్క్-2 ఇంజిన్లు స్వదేశీ అధునాతన మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లోని మొదటి రెండు స్క్వాడ్రన్‌లను అమెరికన్ కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ సహకారంతో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని అనుమతులను అమెరికా పేర్కొన్నారు. జూన్‌లో ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా రక్షణ తయారీ రంగంలో ఇరు దేశాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు జరిగిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా భారతీయ కంపెనీ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌తో కలిసి అమెరికా కంపెనీ జనరల్ ఎలక్ట్రిక్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్లను తయారు చేయనుంది. జనరల్ ఎలక్ట్రిక్ సంయుక్తంగా యూఎస్ కాంగ్రెస్‌లో ఫైటర్ ఇంజిన్‌లను తయారు చేసేందుకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసింది. ఇప్పుడు అమెరికా ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని డీఆర్డీవో చీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సహకారంతో జనరల్ ఎలక్ట్రిక్ ఎఫ్-414 జెట్ ఇంజిన్లను తయారీ చేయనున్నది. రెండు కంపెనీలు కలిసి భారతదేశంలో 99 ఇంజిన్లను తయారు చేయనున్నాయి. దీని ధర బిలియన్ డాలర్ల కంటే తక్కువగా ఉంటుందని అంచనా. ఎల్‌సీఏ ఎంకే-2ను సిద్ధం చేయానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్‌కు మూడు సంవత్సరాలు పట్టే అవకాశం ఉందని అంచనా..

## విమానంలో గుర్రం హల్‌చల్.. 31వేల అడుగుల ఎత్తులో ఉండగా తాడు

### తెంపుకుని..పైలట్ ఏం చేశాడంటే..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** ఇటీవల తరచూగా విమానాల్లో అంతరాయం, విమానం గాల్లో ఉండగానే సాంకేతిక లోపం వంటి సమస్యలు అనేకం వార్తల్లో వింటున్నాం. అలాంటి సమయాల్లో విమానం అత్యవసరంగా ల్యాండ్ చేయటం జరుగుతుంది. పలు సందర్భాల్లో విమానంలో ఆటంకం ఏర్పడినప్పుడు, ప్రయాణీకుల ఆరోగ్యం క్షీణించినప్పుడు లేదా ప్రయాణికుల మధ్య గొడవలు తలెత్తినప్పుడు విమానాన్ని అత్యవసరంగా ల్యాండింగ్ చేయవలసి ఉంటుంది. అయితే తాజాగా ఓ విమానం అత్యవసరంగా వెనక్కి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది. న్యూయార్క్ నుండి బెల్జియంకు బయలుదేరిన బోయింగ్ 747 కార్గో విమానం అకస్మాత్తుగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను సంప్రదించింది. పైలట్ అనౌన్స్ చేస్తూ..ఒక గుర్రం దాని స్టాల్ నుంచి తప్పించుకుని వచ్చింది..మేము దానిని అదుపు చేయలేకపోయారు.. మేము వెంటనే తిరిగి వెళ్లాలి అంటూ హంగామా సృష్టించాడు. విమానంలో గుర్రమా అనే కదా మీ సందేహం.. అయితే, పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే..లైవ్ ఏటీసీకి అందిన రికార్డింగ్‌లో పైలట్ ఇలా చెప్పడం వినిపించింది. అవును సార్, ఇది కార్గో విమానం. మా విమానంలో ఒక జంతువు ఉంది. అది గుర్రం. అది దాన్ని కట్టేసిన స్థలం నుండి తప్పించుకుంది..విమానం టేకాఫ్ సమయంలో ఎటువంటి సమస్య ఎదురుకాలేదు.. కానీ విమానం గాల్లో ఉండగా గుర్రం తప్పించుకుందని చెప్పారు. తాము దానిని తిరిగి కట్టేయలేకపోయామని టెన్షన్ పడుతూ చెప్పారు.. అందుకే మేము తిరిగి న్యూయార్క్‌కు వెళ్ళవలసి ఉంటుందని అతడు గట్టిగా చెప్పటం వినిపించింది. ప్రస్తుతం ఈ వార్తల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇది తెలిసిన చాలా మంది నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.


## కాంగ్రెస్ ఎక్కడికి వెళ్తే అక్కడ నేరాలు ఘోరాలే.. ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు..



**ఇయ్యాల్టి న్యూస్, రాజస్థాన్, నవంబర్ 18:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ఏ రాష్ట్రంలో అడుగుపెడుతుందో.. అక్కడ నేరాలు, అవినీతి రాజ్యమేలుతాయని ఆరోపణలు చేశారు. ఓవైపు భారత్ ఈ ప్రపంచానికి ఒక నాయకుడిలా ఎదిగితే, రాజస్థాన్‌లో మాత్రం అవినీతి, అల్లర్లు, నేరాలు పెచ్చుమీరిపోయాయని పేర్కొన్నారు. డిసెంబర్ 3వ తేదీన రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని జోస్యం చెప్పారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ని ప్రధాని మోదీ టార్గెట్ చేస్తూ.. "మంత్రగాడు అయిన అశోక్ గెహ్లాట్‌కు ఓటు వేయకూడదని రాజస్థాన్ ప్రజలు నిర్ణయించుకున్నారు. ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం నుంచి మాయమవుతుంది. ఏ విధంగా ఒక మంత్రగాడు తన మ్యాజిక్ ట్రిక్స్‌తో వస్తువుల్ని మాయం చేస్తాడో, అలాగే రాజస్థాన్ నుంచి కాంగ్రెస్ కనుమరుగవుతుంది. ఒకవైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతుంటే.. మరోవైపు రాజస్థాన్ రాష్ట్రాన్ని గత ఐదేళ్లలో అవినీతి, అల్లర్లు, నేరాల్లో కాంగ్రెస్ అగ్రగామిగా నిలిపింది. అందుకే.. రాజస్థాన్ మాంత్రికుడు గెహ్లాట్‌కు ఈసారి ఓట్లు పడవని రాజస్థాన్ ప్రజలు చెప్తున్నారు" అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా.. తన బుజ్జగింపు విధానాలతో ఉగ్రవాదులు, నేరస్థులు, అల్లరిమూకలకు స్వేచ్ఛనిస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. తన స్వలాభం కోసం రాజస్థాన్ ప్రజల్ని పణంగా పెట్టడానికి కూడా కాంగ్రెస్ వెనుకాడదని అన్నారు. కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో మహిళలు, దళితులపై అత్యధికంగా నేరాలు జరిగాయని పేర్కొన్నారు. అల్లర్లు, రాళ్ల దాడి, కర్ఫ్యూల కారణంగా.. రాజస్థాన్ రాష్ట్ర ప్రజలు హోలీ, రామ నవమి, హనుమాన్ జయంతి వంటి పండగలను శాంతియుతంగా జరుపుకోలేకపోయారన్నారు. రాజస్థాన్ మహిళల విశ్వాసాన్ని సైతం కాంగ్రెస్ వమ్ము చేసిందని ప్రధాని పేర్కొన్నారు.

## వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు ప్రధాని మోదీ.!

### మోదీతోపాటు ఆస్ట్రేలియా ఉప ప్రధాని.




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** క్రికెట్ అభిమానులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అహ్మదాబాద్ వేదికైంది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యక్షంగా వీక్షించనున్నారు. మోదీతో పాటు ఆస్ట్రేలియా ఉప ప్రధాని రిచర్డ్ మార్లెస్ హాజరు కానున్నారు. మ్యాచ్‌ను వీక్షించడానికి దేశ విదేశాల నుంచి ప్రముఖులు రానున్న నేపథ్యంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. మ్యాచ్ నిర్వహణకు కావాల్సిన భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. మ్యాచ్ సజావుగా సాగేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. మ్యాచ్ సందర్భంగా మొత్తం 4,500 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అభిమానులకు ఇబ్బంది కలగకుండా నరేంద్ర మోదీ స్టేడియం వైపు మెట్రో రైళ్ల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ బృందం మ్యాచ్‌కు ముందు పది నిమిషాల పాటు ఎయిర్ షోను నిర్వహించనున్నారు. మిడ్-ఇన్నింగ్స్‌లో కంపోజర్ ప్రీతమ్ ప్రదర్శనతో సహా అనేక ఈవెంట్‌లు నిర్వహించనున్నారు. వింగ్ కమాండర్ సిదేశ్ కార్తిక్ నేతృత్వంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన తొమ్మిది విమానాలు వైమానిక ప్రదర్శన నిర్వహిస్తాయి. మ్యాచ్ టాస్ వేసిన తర్వాత నరేంద్ర మోడీ స్టేడియం పైన ఎయిర్ షో ప్రదర్శిస్తాయి. ఇప్పటివరకు ప్రపంచ వరల్డ్‌కప్‌లలో విజయం సాధించిన జట్ల కెప్టెన్లందర్ని బీసీసీఐ సత్కరించనుంది. సంగీత స్వరకర్త ప్రీతమ్ లైవ్ షో నిర్వహించనున్నారు. 500 కంటే ఎక్కువ మంది డ్యాన్సర్‌లతో ఈ ప్రదర్శన జరగనుంది. మ్యాచ్ సందర్భంగా స్టేడియం విద్యుత్ వెలుగులతో మెరిసిపోనుంది. ఇందుకోసం యూకే నుంచి ప్రత్యేక టెక్నాలజీని తీసుకొచ్చారు.


## గాజా కిండర్ గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు..

### వీడియో రిలీజ్ చేసిన ఇజ్రాయెల్ సైన్యం.



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం మొదలై నెల రోజులు గడిచిపోయింది. గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటి వరకు 12వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజా స్ట్రిప్‌లో మానవతా సహాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. ఇటీవల ఐడీఎఫ్ గాజాలో అల్ షిఫా దవాఖానను ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆసుపత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆసుపత్రి, పాఠశాలల్లో హమాస్ కార్యకలాపాలు కొనసాగిస్తుందంటూ ఆసుపత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్ గార్టెన్‌లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణాయుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వీడియోలో ఇరుకైన గది మూలలో మోటార్ షెల్స్ కనిపించారు. మరో పాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందుగుండు సామగ్రిని కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆసుపత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించుకుంటోందని, పాఠశాలలు.. ఆసుపత్రుల్లో దాచి పెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.

## ఇంట్ల చెప్పి రాలే.. ఇలాంటి స్టంట్‌లు చేస్తున్నావ్..వీడియో చూస్తే కళ్లు బైర్లే..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 18:** స్టంటింగ్ అంటే ఇష్టపడే వ్యక్తులు ఎప్పుడూ చిన్న చిన్న విన్యాసాలు చేయరు. ప్రాణాపాయం కలిగించేవి, లేదంటే.. వాటిని చూసిన ఇవతలి వ్యక్తులకు గూస్‌బంప్‌లను కలిగించే విన్యాసాలను ఎల్లప్పుడూ ఇష్టపడుతుంటారు.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అనేక షాకింగ్ స్టంట్‌ల వీడియోలను మీరు అనేకం చూసి ఉంటారు. అయితే ఈ రోజుల్లో అలాంటి వీడియో ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఇది చూసిన ప్రజలు తమ కళ్లను తామే నమ్మలేకపోతున్నారు. ఈ స్టంట్ వీడియో చాలా ప్రమాదకరమైనది. కానీ, స్టంట్‌మ్యాన్ చాలా హాయిగా చేస్తున్నాడు, వైరల్ వీడియో చూసిన కానీ ప్రేక్షకులు స్పృహ కోల్పోయారు.వైరల్ అవుతున్న ఈ వీడియోలో, బహుళ అంతస్తుల భవనం పైకప్పుపై ఒక వ్యక్తి ఉన్నాడు.. అతను పైకప్పు మీది సన్నని రెయిలింగ్‌పై బ్యాలెన్స్ చేస్తూ నిలబడి ఉన్నాడు. పైకప్పు నుండి కిందకు చూస్తే. అక్కడి రోడ్డు విజువల్ ఎంతో భయానకంగా కనిపిస్తుంది. చాలా మంది వ్యక్తులు అంత ఎత్తు నుండి కిందకు చూడలేరు. కానీ, ఈ వ్యక్తిని చూడండి. అతడు రైలింగ్‌పై ఎంతో నిర్భయంగా నిలబడి ఉన్నాడు. రెయిలింగ్‌పై అతడు ఎటువంటి సపోర్టు లేకుండా నిలబడి ఉన్నాడు. అక్కడ్నుంచి ఏ మాత్రం అటు ఇటుగా అదుపు తప్పినా కూడా ..ప్రాణం గాల్లో కలిసిపోవాల్సిందే.. శరీరం కూడా తూనాతునకలు అవ్వటం ఖాయంగా కనిపిస్తుంది. కానీ, అతడు ఎవరూ ఊహించని సాహసం చేశాడు..ఒక భవనం నుంచి మరో భవనంపైకి దూకుతున్నాడు. ఇలా చేస్తున్నప్పుడు అతని ముఖంలో ఏ చిన్నపాటి భయం ఆనవాళ్లు కూడా కనిపించలేదుఅతడిని చూస్తుంటే ఈ వ్యక్తి చాలా డేంజరస్ స్టంట్స్ చేస్తున్నాడనిపిస్తోంది. అందుకే అస్సలు భయం అనిపించదు. చాలా సార్లు వీడియో చూసిన తర్వాత పడిపోతాడేమో అనిపించింది. కానీ ఆ వ్యక్తి తన పాదాలను ఎక్కడా తడబడనివ్వలేదు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/



చూసి ముర్వాలే

టాప్ టు బాటమ్ షేపులు కనిపించేలా బాడీకి

## హత్తుకునే డ్రెస్ లో రాశీఖన్నా.. ఆ రెండు హైలైట్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18: రాశీఖన్నా తెలుగుకి గుడ్ బై చెప్పిందా అనే అనుమానాలు వస్తున్నాయి. టాలీవుడ్‌ని ఆమె లైట్ తీసుకుంటుందా అన్నట్టుగా మారింది ఇటీవల పరిస్థితులు. తెలుగులో సినిమాలు చేయకపోవడంతో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. రాశీఖన్నా ఎక్కువగా ముంబయిలోనే ఉంటుంది. అక్కడ ఈవెంట్లలో పాల్గొంటూ సందడి చేస్తుంది. బాలీవుడ్‌లో అవకాశాల వేటలో ప్రతి ఈవెంట్‌లోనూ హైలైట్ అయ్యే ప్రయత్నం చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ ఎల్లీ అవార్డు కార్యక్రమంలో పాల్గొంది.




## బాలయ్య మజాకా.. "మేడ మీద పార్టీలేంటన్నా..?

### నా బ్రాండ్‌కు మారిపో" అంటూ..





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18:**నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగానే కాదు హోస్ట్ గాను అదరగొడుతున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా నిర్వహిస్తున్న అన్ స్టాపబుల్ టాక్ షోకు బాలయ్య హోస్ట్ గా చేస్తున్న విషయం తెల్సిందే. ఇప్పటికే విజయవంతంగా రెండు సీజన్స్ పూర్తి చేసుకున్న అన్ స్టాపబుల్ ఇప్పుడు మూడో సీజన్ కు రెడీ అయ్యింది. లిమిటెడ్ ఎడిషన్ తో ప్రారంభమైన అన్ స్టాపబుల్ సీజన్ 3 కి మొదటి గెస్ట్ లుగా బాలయ్య నటించిన భగవంత్ కేసరి మూవీ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, శ్రీలీల, దర్శకుడు అనిల్ రావిపూడి హాజరయ్యారు. తాజాగా సెకండ్ ఎపిసోడ్ కు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. సెకండ్ ఎపిసోడ్ లో యానిమల్ మూవీ టీమ్ బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్, రష్మిక మందన్న , దర్శకుడు సందీప్ రెడ్డి వంగ హాజరయ్యారు.ఈ ప్రోమోలో బాలకృష్ణ డబుల్ ఎనర్జీతో కనిపించారు. ముందుగా సందీప్ రెడ్డిని పిలిచి ఆయనతో సరదాగా కబుర్లు చెప్పారు. సాయంత్రం ఏంటి మరి..? అని బాలయ్య అడగ్గానే ఓన్లీ విస్కీ సార్ అని సమాధానం ఇచ్చాడు సందీప్. అది మానేసి నా బ్రాండ్ కు వచ్చే సేయ్.. స్టోరీలు ఇంకా ఫాస్ట్ గా రాస్తావ్ అంటూ నవ్వులు పూయించారు బాలయ్య.ఆతర్వాత హీరో రణబీర్ కపూర్ ను తనదైన స్టైల్ లో ఇన్వైట్ చేశారు. రణబీర్ కపూర్ రాగానే బాలకృష్ణ మూవీ డైలాగ్ చేశారు. ఫ్లూటు జింక ముందు ఊదు సింహం ముందు కాదు అంటూ బాలకృష్ణ డైలాగ్ తో అదరగొట్టాడు రణబీర్. ఆ వెంటనే రశ్మికను ఇన్వైట్ చేసి ఆమెను తన మాటలతో ఫ్లాట్ చేశారు. నువ్వు మెలికలు తిరుగుతుంటే నా గుండె మెలికలు తిరుగుతుంది అని అన్నారు దానికీ రష్మిక ఫిదా అయిపోయింది. ఇక తికమక పెట్టె ప్రశ్నలతో నవ్వులు పూయించారు బాలయ్య. ఈ క్రమంలోనే విజయ్ దేవరకొండకు ఫోన్ చేయించి మాట్లాడించారు. విజయ్ తో మాట్లాడుతున్న సమయంలో రష్మిక మొఖం వెలిగిపోయింది. అలాగే సందీప్ విజయ్ తో మాట్లాడుతుంటే ఈ మేడ మీద పార్టీలు ఏంటన్న..? విజయ్ కు చెప్పు ఐ లవ్ రష్మిక అని అన్నారు బాలకృష్ణ. ఆ తర్వాత పైసా వసూల్ సాంగ్ కు రణబీర్ కపూర్ తో కలిసి స్టెప్పులేశారు బాలయ్య. చివరిలో బాలకృష్ణ ట్రబుల్ డైలాగ్ చెప్పి ఆకట్టుకున్నాడు రణబీర్ కపూర్. ఈ ఎపిసోడ్ ఆహాలో నవంబర్ 24న స్ట్రీమింగ్ కానుంది.

## ఏమన్నా ఉండా... లేడీ ఎమ్మెల్యే అందాలపై స్పాట్ లైట్, ఇంటర్నెట్ ని ఊపేస్తున్న ఫొటోస్.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18:**సరైనోడు చిత్రంలో కేథరిన్ పోషించిన లేడి ఎమ్మెల్యే పాత్ర అందరికి గుర్తుండిపోతుంది. అప్పటి నుంచి కేథరిన్ ని ఫ్యాన్స్ ముద్దుగా ఎమ్మెల్యే మేడం అని పిలుస్తున్నారు.బొద్దుగా ఉంటూ గ్లామర్ లుక్ లో ప్రతి ఒక్కరిని ఆకర్షించే హీరోయిన్ కేథరిన్. అందం, నటన ఉన్నప్పటికీ కేథరిన్ స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకోలేకపోయింది.తాజాగా కేథరిన్ సోషల్ మీడియాలో మైండ్ బ్లోయింగ్ ఫొటోస్ షేర్ చేసింది. ఉక్కిరి బిక్కిరి చేసే ఎద సోయగాలతో కేథరిన్ రెచ్చిపోయింది. అంతే కాదు కుర్రాళ్ళని కాల్చేసే చూపులతో కసిగా చూస్తోంది. ఇటీవల కేథరిన్ కి చెప్పుకోదగ్గ ఆఫర్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో యువతని ఆకట్టుకునే విధంగా గ్లామర్ ఒలకబోస్తూ డైరెక్టర్స్, నిర్మాతలని కూడా తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తోంది.




## వయస్సు పెరుగుతుందా.. తగ్గుతుందా..

### ఈరేంజ్ లో భూమిను చూస్తే మైండ్ బ్లాకే.



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18:**సీనియర్ నటి భూమికా చావ్లా తెలుగు ఇండస్ట్రీలో కొన్నేళ్ల పాటు సందడి చేసిన విషయం తెలిసిందే. స్టార్స్ సరసన నటించి మెప్పించింది. తన పెర్ఫామెన్స్ తో ప్రేక్షకుల హృదయాల్లో చోటు దక్కించుకుంది. అయితే, భూమికా అప్పటికీ ఇప్పటికీ ఏమాత్రం ఛేంజ్ కాలేదు. ప్రస్తుతం ఇండస్ట్రీలో సెకండ్ ఇన్నింగ్స్ ను ప్రారంభించిన ఈ ముదురు భామ సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గానే కనిపిస్తోంది. చెక్కు చెదరని అందంతో ఆకట్టుకుంటోంది. మరోవైపు ఈ ముద్దుగుమ్మ తన చిత్రాలకు సంబంధించిన అప్డేట్స్ ఇస్తూ నెట్టింట సందడి చేస్తోంది. అలాగే స్టన్నిగ్ ఫొటోషూట్లు చేస్తూ మతులు పోగొడుతోంది. ఒకప్పుడు అందంతో ఆకట్టుకున్న భూమికా ఇప్పటికీ అలాగే మెరుస్తూ మైమరిపిస్తోంది. తాజాగా భూమికా పంచుకున్న ఫొటోలను చూస్తే కుర్రకారుకు మైండ్ బ్లాక్ అనే చెప్పాలి. వయస్సు పెరుగుతున్నా కొద్దీ మరింత యంగ్ గా కనిపిస్తూ మతులు పోగొడుతోంది. కిర్రాక్ అవుట్ ఫిట్లలో ఖతర్నాక్ ఫోజులిస్తూ మతిపోగొడుతోంది.

## 'సలార్' ట్రైలర్ రిలీజ్ కి ముహూర్తం ఫిక్స్..!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18:** ప్రభాస్ హీరోగా 'సలార్' సినిమా రూపొందుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మిస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నాడు. రెండు భాగాలుగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఫస్టు పార్టును డిసెంబర్ 22వ తేదీన పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నారు.ఈ నేపథ్యంలో ఈ సినిమా నుంచి ట్రైలర్ ను రిలీజ్ చేయడానికి ముహూర్తాన్ని ఖరారు చేశారు. డిసెంబర్ 1వ తేదీన రాత్రి 7:19 నిమిషాలకు ట్రైలర్ ను వదలనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్తగా మరో పోస్టర్ ను వదిలారు. పూర్తిగా యాక్షన్ లోకి దిగిపోయిన ప్రభాస్ లుక్ ఆకట్టుకుంటోంది. ప్రభాస్ సరసన శ్రుతి హాసన్ నటిస్తున్న ఈ సినిమాలో, జగపతిబాబు .. పృథ్వీ రాజ్ సుకుమారన్ .. గరుడ రామచంద్రరాజు ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. స్పెషల్ సాంగ్ లో సిమ్రత్ కౌర్ మెరవనుంది. రవి బస్రూస్ సంగీతాన్ని సమకూర్చుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఆ అంచనాలను ఈ సినిమా ఎంతవరకు అందుకుంటుందనేది చూడాలి.

## హాలీవుడ్‌లోకి మన జగ్గూభాయ్.. వెళ్లమంటారా? అంటూ ని అభిమానులకు ప్రశ్న.

- విలక్షణ నటనతో దూసుకెళ్తున్న జగపతిబాబు
- హాలీవుడ్ నుంచి పిలుపు వచ్చిందన్న జగ్గూభాయ్
- వెళ్లి దున్నేసి రావాలంటూ నెటిజన్ల కామెంట్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18:**టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రహీరోగా ఓ వెలుగు వెలిగి ఆపై కొంతకాలంపాటు మాయమైన జగపతిబాబు.. సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం దూకుడుమీదున్నారు. విలన్‌గా, కేరెక్టర్ ఆర్టిస్టుగా తానేంటన్నది నిరూపించుకుంటూ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. విలక్షణ నటనతో తెలుగు చిత్ర పరిశ్రమలో తనదైన ముద్రవేసిన జగ్గూభాయ్‌ను ఇప్పుడు హాలీవుడ్ కూడా పిలుస్తోంది.ఈ విషయాన్ని ఆయన ఎక్స్ ఖాతా ద్వారా స్వయంగా వెల్లడించారు. హాలీవుడ్ తనను పిలుస్తోందని, ఏమంటారని అభిమానులను అభిప్రాయం అడిగారు. ఆయన ప్రశ్నకు నెటిజన్లు సరదాగా స్పందించారు. హాలీవుడ్‌ను కూడా దున్నేసి రావాలని కొందరంటే.. ఇంగ్లిష్ వాళ్లు మిమ్మల్ని తట్టుకోగలరా? అని ఇంకొందరు సరదాగా కామెంట్ చేశారు.

## చీరకట్టులో.. అబ్బా అనిపిస్తున్న హెబ్బా పటేల్, పిచ్చెక్కిస్తున్న కుమారి అందాలు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్18: టాలీవుడ్ లో ఎన్ని ప్రయత్నాలు చేసినా.. స్టార్ హీరోయిన్ అనిపించుకోలేకపోయింది హెబ్బా పటేల్. గుర్తింపు వచ్చినా.. తగిన గుర్తింపు రాలేదు బ్యూటీకి. అయినా తన వంతుగా కష్టపడుతూనే ఉంది బ్యూటీ. ఇక హెబ్బా పటేల్ వరుస వెబ్ కంటెంట్ తో దూసుకుపోతోంది అటు బాలీవుడ్ లో కూడా గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. ఇటు స్క్రీన్ మీద తన ప్రయత్నం తాను చేస్తూనే.. అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోయింగ్ ను పెంచుకునే పనిలో పడింది హెబ్బా పటేల్. అందులో భాగంగానే హాట్ హాట్ అందాలు ఆరబోస్తూ.. నెట్టింట సందడి చేస్తోంది చిన్నది. హాట్ నెస్ విషయంలో ఏమాత్రం తగ్గడం లేదు బ్యూటీ.. ఫ్యాషన్ డ్రెస్ వేసినా.. చీరకట్టినా.. హెబ్బా హాట్ గానే కనిపిస్తుంది. నెటిజన్లను ఆకట్టుకుంటూ..ఫాలోయింగ్ ను పెంచుకుంటుంది బ్యూటీ. తాజాగా హెబ్బా పటేల్ చీరకట్టులోసెక్సీగా కనిపించింది ఎగసిపడుతున్న ఎద అందాలతో.. మత్తుకళ్లో..ఆకట్టుకుంటుంది బ్యూటీ.. అబ్బ.. హెబ్బా అనిపిస్తోంది. అదిరిపోయే అందాలతో విందు చేస్తోంది బ్యూటీ.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838